News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :38 | ఖమ్మం | శుక్రవారం, మార్చి 28, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం

- దేవాదులలో మూడో దశ మోటారును ప్రారంభించిన ఉత్తమ్, పొంగులేటి
- ధర్మసాగర్ రిజర్వాయర్‌కు చేరుకున్న గోదావరి జలాలు
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లివ్వడానికే ప్రాధాన్యం: ఉత్తమ్



వరంగల్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లివ్వడానికే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 60 వేల ఎకరాలకు సాగునీరు అందించే దేవాదుల మూడో దశ మోటారును దేవన్నపేట పంప్‌హౌస్ వద్ద గురువారం మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఉత్తమ్ లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌కు చేరుకున్నాయి. రిజర్వాయర్‌ను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మామిడాల యశస్విని‌రెడ్డి, కేఆర్ నాగరాజులతో కలిసి పరిశీలించిన మంత్రులు.. అక్కడ గోదావరి జలాలకు పూజలు చేశారు. అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. 'రెండున్నర దశాబ్దాలుగా సాగుతున్న దేవాదుల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వేగవంతం చేసింది. మూడు దశల్లో ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాల్లోని ఆరు లక్షల ఎకరాలకు సాగునీరందించే ఈ ఎత్తిపోతల పథకం వివరాలు 2లో..



## నియోజకవర్గాల పునర్విభజన

# దక్షిణాదిపై దాడే

- ఆయా రాష్ట్రాలను నియంత్రించేందుకు కేంద్రం యత్నం
- దీనిపై కలిసికట్టుగా పోరాటం చేద్దాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం.. అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్: "దేశంలో 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 నుంచి 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. రాష్ట్రాలను నియంత్రించడానికి పునర్విభజనను వినియోగించుకోవాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా దక్షిణాది రాష్ట్రాలపై దాడి చేస్తోంది. ఇదే జరిగితే భవిష్యత్తులో మనతో సంబంధం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పాటవుతాయి. దీనికి వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పునర్విభజన (డీలిమిటేషన్)కు వ్యతిరేకంగా గురువారం శాసనసభలో ఆయన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

**జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు..**

"రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా పునర్విభజనపై కేంద్రం చేస్తున్న కసరత్తు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేంద్రం ఆదేశాలను పాటించి జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. పునర్విభజనకు కేవలం జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు. ఎంపీ స్థానాలను యథాతథంగా ఉంచాలి. సరిహద్దుల్లో మార్పులు, చేర్పులు చేయాలి. ఎస్సీ, ఎస్టీలకు సీట్లు పెంచాలి. మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో వివరాలు 2లో..

## వల్లభనేని వంశీకి ఎదురుదెబ్బ... బెయిల్ పిటిషన్ కొట్టివేసిన కోర్టు

- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు
- వంశీ బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన జడ్జి
- కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురి బెయిల్ పిటిషన్లు కూడా కొట్టివేత



వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సీఐడీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలిం ది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను సీఐడీ కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ పై మంగళవారం నాడు ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. వంశీకి బెయిల్ ఇవ్వొద్దని... బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని వివరాలు 2లో..

## భారీ విరాళాలు అందుకున్న టీటీడీ

- ఇటీవల టీటీడీకి భారీగా విరాళాలు
- రూ.2.45 కోట్ల విరాళాలు
- సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

వివరాలు 2లో..



## పుతిన్ మరణం దగ్గరలోనే!

- రష్యా ప్రెసిడెంట్ పుతిన్ పై జెలెన్ స్కీ షాకింగ్ కామెంట్స్
- పుతిన్ త్వరలో చనిపోతారని జోస్యం
- అనారోగ్యంతో బాధపడుతున్నాడని తమకు సమాచారం ఉందన్న జెలెన్ స్కీ
- ఆయన మరణంతోనే యుద్ధం ఆగుతుందని వ్యాఖ్య



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పుతిన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఇటీవల ఆయనకు గుండెపోటు వచ్చిందని తమకు సమాచారం ఉందని ఆయన వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు. వివరాలు 2లో..

## ఎక్కడైనా నూరు శాతం రుణమాఫీ జరిగిందా?




- జరిగినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా
- దిగ్గజ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ దివాలాగా చిత్రీకరిస్తున్నారు
- ఇది రోల్డ్‌గోల్డ్ ప్రభుత్వం
- భారాస సభ్యుడు కేటీఆర్
- తెలంగాణను కేంద్రం దగా చేస్తోందని ధ్వజం

వివరాలు 2లో..

రాష్ట్రంలో కొడంగల్, కొండారెడ్డిపల్లి, సిరిసిల్ల సహా ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలుగుతానని భారాస శాసనసభ్యుడు కేటీఆర్ సవాల్ విసిరారు. ప్రజలు గోల్డ్ అనుకుని కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గెలిపించారని, తీరా రోల్డ్ గోల్డ్ అని తేలిందని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డిని జైలుకు పంపింది న్యాయస్థానాలని, ప్రభుత్వం కాదని అన్నారు. ఒకరిని జైలుకు పంపే అధికారం సీఎంకు ఉండదని, నేరాలు నిర్ధారించేది.. జైలుకు పంపేది కోర్టులు మాత్రమేనని తెలిపారు. ముఖ్యమంత్రి..

## ఓలా, ఉబెర్ లకు పోటీ.. రోడ్లపైకి ప్రభుత్వ 'సహకార్ ట్యాక్సీ'




- 'సహకార్ ట్యాక్సీ'... ఊబర్, ఓలా, ర్యాపిడోలకు దీటుగా కేంద్రం నూతన విధానం
- పార్లమెంటులో ప్రకటన చేసిన అమిత్ షా
- డ్రైవర్లకే లాభాలు, కార్పొరేట్ సంస్థలకు వాటా ఇవ్వాల్సిన పనిలేదని వెల్లడి
- త్వరలోనే టూ వీలర్, ఆటో, ఫోర్-వీలర్ టాక్సీల నమోదు
- రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా సహకార్ టాక్సీ సేవలు అందుబాటులోకి!

వివరాలు 2లో..

## అప్పులు తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి



- తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్న మహేశ్వర్ రెడ్డి
- ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, రొటేషన్ చక్రవర్తిలా ఉందని ఎద్దేవా
- అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్, రెండో ముద్దాయి కాంగ్రెస్ అన్న బీజేపీ ఎమ్మెల్యే

వివరాలు 2లో..

## ఆ రూ.70 వేల కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయి..?




బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లు ప్రవేశపెట్టిన బడ్జెట్?లో ఖర్చు చేయని నిధులు ఎన్ని..? బడ్జెట్?లో పెట్టి ఖర్చు చేయని ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్లలో బడ్జెట్?లో పెట్టినప్పటికీ రూ.70 వేల కోట్లు ఖర్చు చేయలేదు.. ఆ నిధులు ఏమయ్యాయని నిలదీశారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం (మార్చి 27) ద్రవ్య వినిమయ బిల్లుకు డిప్యూటీ సీఎం భట్టి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "చాలా ఆశలతో తెచ్చుకున్న రాష్ట్రం ఇది. వివరాలు 2లో..

## ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించింది



- కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన
- పలు గ్రామాల్లో ప్రజలను కలిసిన వైనం
- ప్రజలు కాస్త ఓపిక పట్టాలని... చంద్రబాబు చెప్పినవన్నీ చేస్తారని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## సైబర్ మోసాలు జరుగుతుంటే బ్యాంకులు ఏం చేస్తున్నాయి..

### మేనేజర్ల పాత్రపై హైకోర్టు సీరియస్

సైబర్ నేరాల కేసుల్లో తెలంగాణ హైకోర్టు సీరియస్ కామెంట్స్ చేసింది. సైబర్ మోసాలు జరుగుతుంటే బ్యాంకులు ఏం చేస్తున్నాయని ప్రశ్నించింది. ఒకేరోజు ఒకే అకౌంట్ కు దాదాపు 5 కోట్ల రూపాయలు ట్రాన్స్ ఫర్ అవుతుంటే మేనేజర్లు ఏం చేస్తున్నారని వివరాలు 2లో..



## నియోజకవర్గాల పునర్విభజన

# దక్షిణాదిపై దాడే

- మొదటి పేజీ తరువాయి

119 అసెంబ్లీ సీట్లను తక్షణమే 153కు పెంచాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతోంది.దజనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే రాష్ట్రాల మధ్య అంతరం పెరుగుతుందని, సుహృద్భావం దెబ్బతింటుందని భావించి 1975 సమయంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ 25 ఏళ్లపాటు వాయిదా వేశారు. 2002లో అప్పటి ప్రధాని వాజ్‌పేయీ కూడా రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పెరగవద్దని భావించి పునర్విభజనను వాయిదా వేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక పునర్విభజనపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ నిర్వహించిన సమావేశంలో కేంద్రం నిర్ణయం నష్టం కలిగిస్తే దాన్ని ఎదుర్కోవాలని నిర్ణయించాం. పునర్విభజనపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఆ ఆలోచనే లేదని కొందరు కేంద్ర మంత్రులు చెబుతున్నారు. వారు చెప్పేది అర్ధ సత్యాలే. రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాల నియంత్రణకు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. అదే జరిగితే బిహార్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో నియోజకవర్గాలు పెరుగుతాయి. దక్షిణాదిలో జనాభా నియంత్రణ వల్ల స్థిరీకరణ జరిగింది. జనాభా వృద్ధి రేటు 1.8 శాతమే ఉంది. ప్రస్తుతం 543 పార్లమెంటు నియోజకవర్గాల్లో దక్షిణాది వాటా 24% ఉండగా.. పునర్విభజనతో 19 శాతానికి పడిపోయే అవకాశం ఉంది.

### పన్నుల ఆదాయంలో తిరిగొచ్చేది తక్కువే..

కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి 36 శాతం పన్ను ఆదాయం వెళ్తోంది. తిరిగొచ్చేది తక్కువ. తెలంగాణ నుంచి రూపాయి వెళ్తోంటే 42 పైసలు వెనక్కి ఇస్తున్నారు. బిహార్‌కు రూపాయికి రూ.6.06 ఇస్తున్నారు. యూపీకి రూ.2.73, మధ్యప్రదేశ్‌కు రూ.1.70 ఇస్తున్నారు. ఆర్థికంగా నష్టపోయినా పర్వాలేదని.. దేశాభివృద్ధిలో భాగస్వాములుగా మారాం. ఇప్పుడు రాజకీయంగా మన ప్రాతినిధ్యాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేం. అందుకే పునర్విభజనపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్నాం. 2002లో ప్రధాని వాజ్‌పేయీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నారో, లేదో చెప్పాలి. 2011 లేదా 2026 జనాభా ఆధారంగా పునర్విభజన చేపడితే భవిష్యత్తులో మనతో సంబంధం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పాటవుతాయి.

### త్వరలోనే పార్టీలు, సంఘాలతో చర్చ..

దక్షిణాది రాష్ట్రాలపై దాడి జరుగుతోందని అర్థమవుతోంది. కేంద్రంతో మాట్లాడదాం. అంగీకరిస్తే సరి. లేకుంటే పార్టీలకతీతంగా కలిసికట్టుగా పోరాటం చేద్దాం. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, పుదుచ్చేరి సీఎంలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలో పునర్విభజనపై జానారెడ్డి, భట్టివిక్రమార్క, కేశవరావుల నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నాం. భవిష్యత్తులో జరగబోయే నష్టాలపై చర్చిద్దాం. రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దాం. సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అందరూ మద్దతు పలకాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. అనంతరం.. పునర్విభజన (డీలిమిటేషన్)కు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించిందని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

### ఇదే బాటలో మరిన్ని రాష్ట్రాలు
### -తమిళనాడు సీఎం స్టాలిన్

నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ శాసనసభలో చేసిన తీర్మానం ఒక ముఖ్యమైన మైలురాయిలా నిలిచిపోతుందని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో శాసనసభ గురువారం తీర్మానం చేసిన నేపథ్యంలో స్టాలిన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "న్యాయం, సమానత్వం, సమాఖ్య స్ఫూర్తిని సమర్థిస్తూ.. సరైన రీతిలో పునర్విభజన కోరుతూ తెలంగాణ శాసనసభలో తీర్మానం చేశారు. చెన్నైలో ప్రతిపాదించిన అంశాలు హైదరాబాద్‌లో నెరవేరాయి. హైదరాబాద్‌లో ఐక్య కార్యాచరణ సమితి రెండో సమావేశం జరగనున్న నేపథ్యంలో.. మరిన్ని రాష్ట్రాలు ఇదేబాటలో నడుస్తాయి. తమిళనాడును అనుసరిస్తూ చేపట్టిన ఈ చర్య.. మన ప్రజాస్వామ్య సమతుల్యతను దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా ప్రతిఘటించే సమష్టితత్వాన్ని బలోపేతం చేస్తుంది. ఒక ప్రాంతానికి అన్యాయం చేసేలా దేశ భవిష్యత్తును రాసేందుకు ప్రయత్నించే వారెవర్నీ అనుమతించబోం" అని స్టాలిన్ స్పష్టం చేశారు.

### వివక్షాపూరిత పునర్విభజనను అడ్డుకుంటాం
### -సీఎం

"రాజకీయ ఆత్మగౌరవం విషయంలో రాజీపడం. రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడుకుంటాం. పునర్విభజనపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఈరోజే తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఆర్థికంగా బలమైన రాష్ట్రాలపై వివక్షతో కూడిన పునర్విభజనను అనుమతించబోం. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేసినా పోరాడతాం. మొదటి పోరులో ఈ రోజు విజయం సాధించాం. ముందున్న సుదీర్ఘ పోరులో కూడా గెలుస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### 11 ఏళ్లుగా ఎందుకు అమలు చేయలేదు?

"ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని నియోజకవర్గాలకు 119 నుంచి 153, ఏపీలో 175 నుంచి 225కు పెంచాలి. పదకొండు సంవత్సరాలైనా దాన్ని అమలు చేయలేదు. నేను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో ప్రశ్న అడిగితే 2026 జనాభా లెక్కల తర్వాత చేస్తామన్నారు. అదే సందర్భంలో జమ్మూకశ్మీర్‌లో నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. అందుకు 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకున్నారు. సిక్కింలో కూడా పెంచుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతున్నారని స్పష్టమైంది. మీకు(భాజపాకు) రాజకీయంగా ఉపయోగపడుతుంది అనుకుంటే ఒకరకంగా.. లేదంటే మరో రకంగా చేస్తారా?"

# ఆ రూ.70 వేల కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయి..?

- మొదటి పేజీ తరువాయి

లక్ష్యాలకు అనుగుణంగా మన ఖర్చులు ఉండాలి. ఈ సభలో ప్రజల కోసమే చర్చ జరగాలని మా ఆకాంక్ష" అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా మేం అడ్డగోలుగా బడ్జెట్ అంచనాలు పెంచలేదని.. వాస్తవానికి దగ్గరగా ఉండాలని వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని తెలిపారు. మేం ఎంత ఖర్చు చేస్తామో.. అంతే బడ్జెట్ పెట్టామని చెప్పారు. రూ.1,658 కోట్లు గృహజ్యోతి పథకం కింద చెల్లిస్తున్నాం. రూ.3,223 కోట్లు ఆర్టీసీ మహాలక్ష్మి స్కీమ్?కు ఇస్తున్నాం. రూ.14,375 కోట్లు పవర్ సెక్టార్?కు అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్?లో పెట్టిన రూ.5లక్షల కంటే తక్కువ బిల్లులు మేం అధికారంలోకి వచ్చాక క్లియర్ చేశామని చెప్పారు.ఇవే కాకుండా బీఆర్ఎస్ పెట్టిన ఇతర పెండింగ్ బకాయిలను మేం చెల్లిస్తున్నామని తెలిపారు. మేం ప్రవేశపెట్టిన బడ్జెట్ నేరుగా లబ్ధిదారులకు వెళ్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో భట్టి మాట్లాడుతుండగా కేటీఆర్, హరీష్ రావు రన్నింగ్ కామెంట్రీ చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన భట్టి.. "నేను మీలా యాక్సిడెంటల్?గా రాజకీయాల్లోకి రాలేదు. చట్టసభలను రాజకీయ స్వార్థాల కోసం ఏనాడు వాడలేదు. అధికారం అనేది ఓ బాధ్యతగా తీసుకున్నాం. వచ్చిన అవకాశాన్ని ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. మేం దోపిడీ చేయడానికి రాజకీయాల్లోకి రాలేదు" అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వెనకబడిన వారికి వాళ్ల వాటా వాళ్లకు దక్కాలని ఆలోచించామని..

అత్యంత సున్నితమైన ఎస్సీ వర్గీకరణ, కుల గుణనను కూడా మేం పరిష్కారించామని తెలిపారు. దీంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. కమిట్మెంట్ ఉంది కాబట్టే కులగణన సర్వే సమర్ధవంతంగా పూర్తి చేశామన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఖాళీలన్నీ భర్తీ చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక చేసేందుకు ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి రూ.600 కోట్లు కేటాయించామని.. ఈ పథకంలో ఈడబ్ల్యూఎస్ వాళ్లను కూడా అర్హులుగా చేర్చామని.. దీంతో మరో కూ.3 వందల కోట్లు కలిపి మొత్తం రూ.9 వందల కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు.

## ఎక్కడైనా నూరు శాతం రుణమాఫీ జరిగిందా?

- మొదటి పేజీ తరువాయి

సభలో ఒకలా, బయట మరోలా మాట్లాడుతున్నారన్నారు. దిగ్గజ రాష్ట్రాన్ని దివాలా తీసిందంటూ అపఖ్యాతి పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తెలంగాణపై రెండు ఢిల్లీ పార్టీలు సవతితల్లి ప్రేమ చూపాయన్నారు. గురువారం శాసనసభలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా

'పదేళ్ల కాలంలో కేసీఆర్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టారు. కానీ 11 ఏళ్లుగా కేంద్రం తెలంగాణను దగా చేస్తోంది. విభజన హామీలు నెరవేర్చలేదు. వీటన్నింటినీ రాష్ట్ర బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించలేదు. మనకు జరిగిన అన్యాయంపై ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడకపోవడం బాధాకరం. లోక్‌సభ ఎన్నికల్లో మాకు గుండు సున్నా వచ్చింది. మరి కాంగ్రెస్‌కు 8 మంది, భాజపాకి 8 మంది ఎంపీలున్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఇద్దరున్నారు. అయినా తెలంగాణకు కేంద్ర బడ్జెట్లో సున్నానే మిగిలింది. కొట్లాడకపోతే కేంద్రం మన మాట వినదు. అందుకు మేమూ కలిసి వస్తాం.

### ఒక్క ఊరిలోనైనా రుణమాఫీ అయిందా?

హామీల అమలు విషయంలో రేవంత్ పరిపాలన పూర్తిగా విఫలమైంది. రైతులను రెచ్చగొట్టి రూ.2 లక్షల రుణం మాఫీ చేస్తామన్నారు..ఇంతవరకూ కాలేదు. ఉచిత కరెంట్ అంటే కాంగ్రెస్సే అని చెప్పుకొంటున్నారు.. కానీ నాడు తెదేపా సభ్యునిగా ఉన్నపుడు తన తండ్రి చనిపోతే నీళ్ల చల్లుకోవడానికి కరెంట్ లేదని చెప్పారు కదా..?

### రేవంత్ స్వాతంత్ర్యోద్యమంలో జైలుకెళ్లారా?

రేవంత్‌రెడ్డి ఏమైనా స్వాతంత్ర్యోద్యమంలో జైలుకు వెళ్లారా? తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జైలుకు నేనూ వెళ్లాను. మీ జూబ్లీప్యాలెస్ పైకి డ్రోన్ పంపితే మీరు ఊరుకుంటారా..? అక్కడ మీ భార్యాపిల్లలను ఫొటోలు తీస్తే ఊరుకుంటారా? మీరు నాడు ఇష్టానుసారం మాట్లాడినపుడు మీ నీతులేమయ్యాయి.. మా ఇంట్లో మైనర్లను దూషించింది మీరు కాదా..? ఇళ్లలో చొరబడతా.. నా ఇష్టమున్నట్లు చేస్తా అంటే ఎవరైనా ఊరుకుంటారా? నేను అనుకుంటే ఎవరూ మిగలరని సీఎం అంటున్నారు. సీఎంకు అపరిమితమైన అధికారాలుండవు. ఆయన ఏం అనుకున్నా, ఏం చేసుకున్నా ఫరక్ పడదు. ఆయన వల్ల రాబోయే 20 ఏళ్లు కాంగ్రెస్‌కు ఓటెయ్యాలంటే తెలంగాణ మొత్తం భయపడే పరిస్థితి వస్తుంది. సీఎంలో ఒక అపరిచితుడున్నారు. మొన్న రవీంద్రభారతిలో సీఎం మాట్లాడిన సమయంలో మమ్మల్ని ఎవరూ నమ్మడంలేదు.. మనకు అప్పు పుట్టట్లేదన్నారు. ఇక్కడేమో రూ.1.58 లక్షల కోట్ల అప్పు చేశానని చెప్పారు. ఒకరోజు ఫార్మాసిటీ అంటారు, మరోరోజు ఫ్యూచర్ సిటీ అంటారు, ఇంకోరోజు ఏఐ సిటీ.. ఫోర్త్ సిటీ అంటారు. తనకు కక్ష సాధింపు లేదని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు భారాస పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు? ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ పూర్తయినప్పటికీ కోపంతో రద్దు చేశారు. ఫార్మాసిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది.. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే గొడవైందంటూ మాకు అంటగడితే ఎలా..?

## ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత

# స్వాతంత్ర్యం లభించింది

:ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించిందని, కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు పాలనా సామర్థ్యం గురించి రాష్ట్ర ప్రజలకు తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారంటే అందుకు చంద్రబాబు గారిపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.

రెండో రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మోడల్ కాలనీ, కృష్ణదాసపల్లి, జరుగు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. మహిళలు తమపై తాము నమ్మకం పెట్టుకుని ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు.

### కాస్త ఓపిక పట్టండి!

ఎన్నికల్లో గెలుపు కోసం కొందరు సాధ్యం కాని హామీలు ఇస్తారు. కానీ చంద్రబాబు గారు చెప్పారంటే చేతల్లో చేసి చూపిస్తారు. ప్రజలు కాస్త ఓపిక పట్టాలి. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి. ఒక ఇండస్ట్రీ తీసుకురావాలంటే అంత ఆషామాషీ కాదు. 2019 తర్వాత చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ నిలిచేది. పోలవరం పూర్తయ్యేది.

రాష్ట్రాన్ని చంద్రబాబు నిలబెడతారు. రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు సహా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ నీటి సమస్య తీర్చేందుకు వీలైనంత త్వరగా హంద్రీనీవా పూర్తిచేసి అందరికీ నీరు అందిస్తారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఏం చేసిందో ప్రజలు,పారిశ్రామివేత్తలకు తెలుసు.

### డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులు

ఇక్కడికి వచ్చిన మహిళలందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు. మహిళలు ఒకసారి చెబితే చాలు చక్కగా వింటారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు ఉండబట్టే కుటుంబాన్ని తీర్చిదిద్దుతున్నారు. మహిళల కోసం సీఎం చంద్రబాబు అనేక పథకాలు అమలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో మగవారిని మించి విజయాలు సాధించాలని చంద్రబాబు కోరుకుంటూ ఉంటారు.

మహిళలు డబ్బు కోసం ఇబ్బంది పడకూడదని, వారు ఆర్థికంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలు స్థాపించారు. ఒకప్పుడు వందా , రెండు వందల కోసం ఇతరులపై ఆధారపడిన స్త్రీలు నేడు బ్యాంకు లావాదేవీలు స్వయంగా చూసుకునే స్థాయికి చేరారంటే అది చంద్రబాబు తీసుకొచ్చిన డ్వాక్రాతోనే సాధ్యమైంది. మగవాళ్లతో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే మహిళలు ఇంటి బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తు న్నారు. పిల్లల చదువులు చూసుకుంటున్నారు. వ్యాపారంలోకి రాకముందు నేను ఇంటి నుంచి బయటకు రావాలంటేనే సిగ్గుపడే దాన్ని. నేను ఏమైనా చేయగలను అనే ధైర్యం బిజినెస్ లోకి అడుగుపెట్టాకే వచ్చింది. మీ గౌరవం కోసం మీరు పనిచేయండి. మహిళలు తమ సంపాదనను ముందుగా వారి అవసరాలకు వినియోగించుకోవాలి" అని నారా భువనేశ్వరి అన్నారు.

## పుతిన్ మరణం దగ్గరలోనే!

- మొదటి పేజీ తరువాయి

పుతిన్ అనారోగ్యంతో బాధపడుతున్నారంటూ ఇటీవల జరిగిన ప్రచారం నేపథ్యంలో జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

### జెలెన్ స్కీ ఇంకా ఏమన్నారంటే..

"పుతిన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. త్వరలో ఆయన మరణిస్తారు. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసిపోతుంది. ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనడం రష్యాకు ఇష్టం లేదు. యుద్ధం ఆపేయాలని రష్యాపై ఒత్తిడి తీసుకురావాలి" అని జెలెన్ స్కీ ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. కాగా, అమెరికా ప్రతిపాదించిన పాక్షిక కాల్పుల విరమణకు ఉక్రెయిన్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ విషయంలో రష్యాను ఒప్పించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అమెరికా ప్రతినిధులు సౌదీ అరేబియా వేదికగా రష్యాతో చర్చలు జరుపుతున్నారు.

## సైబర్ మోసాలు జరుగుతుంటే బ్యాంకులు ఏం చేస్తున్నాయి..

- మొదటి పేజీ తరువాయి

మండిపడింది. సైబర్ మోసాలపై బ్యాంకుల పాత్రపై గురువారం (మార్చి 27) హైకోర్టు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవల ఒకే ఖాతాకు ఒక్కరోజులోనే 5 కోట్ల రూపాయలు ట్రాన్స్ ఫర్ కావడంపై ఆరా తీసింది. కేరళలోని ఎర్నాకుళం ఎస్బీఐ బ్యాంక్ కీజ్మాడ్ శాఖపై తెలంగాణ హైకోర్టు ఆరా తీసింది. సైబర్ నేరగాళ్లు అమాయకుల అకౌంట్లనుంచి అంత మొత్తంలో కొల్లగడుతుంటే బ్యాంకు మేనేజర్ ఏం చేస్తున్నారని మండిపడింది. ఈ సందర్భంగా బ్యాంకులో కరెంట్ అకౌంట్స్ తెరిచేందుకు ఆర్బీఐ నిబంధనలు పాటించారా అని ప్రశ్నించింది. %=దీ×% నిబంధనలను పాటించారో లేదో రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ క్రమంలో బ్రాంచ్ మేనేజర్ %చీఎ% శ్రావణ్ కుమార్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల డిజిటల్ అరెస్ట్ పేరుతో వరవరావు అనే వ్యక్తి 50 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు. అదే రోజు భారత్ ఎంటర్ ప్రైజెస్ ఖాతాలోకి ఒకే రోజు 5 కోట్ల రూపాయలు బదిలీ అయ్యాయి. చాలా మంది బాధితుల నుంచి 5 కోట్ల రూపాయలు కాజేశారు సైబర్ నేరగాళ్లు. అకౌంట్లో డబ్బు డిపాజిట్ , విత్ డ్రా విషయంలో బ్యాంకు మేనేజర్ వైఫల్యం చెందారని హై కోర్ట్.. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

## అప్పులు తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి

- మొదటి పేజీ తరువాయి

అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, రొటేషన్ చక్రవర్తిలా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్ అయితే, రెండో ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై రాహుల్ గాంధీ తన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. పదిహేను నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.63 లక్షల కోట్లు అప్పులు చేసిందని అన్నారు. అప్పులు చేయడంలో మాత్రమే తెలంగాణ రైజింగ్ కనిపిస్తోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ చేసిన లక్షల కోట్ల విధ్వంసం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ దారిలోనే నడవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వలేదంటూ అవాస్తవాలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ కూటమిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కుటుంబ పార్టీలు మాత్రమే బీజేపీని వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసంపై కాంగ్రెస్ ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం 11 శాతానికి తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేస్తున్నారో లేదో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.

## భారీ విరాళాలు అందుకున్న టీటీడీ

ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల నుంచి భారీ విరాళాలు అందుకుంటోంది. ఏకంగా రూ.2.45 కోట్లు విరాళాల రూపంలో అందాయి. దీనికి సంబంధించిన వివరాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. టీటీడీ చేపడుతున్న వివిధ పథకాలకు భక్తులు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని తెలిపారు. చెన్నైకి చెందిన జినేశ్వర్ ఇన్ ఫ్రా వెంచర్స్ సంస్థ టీటీడీ ఎస్వీ అన్నదాన ట్రస్టుకు రూ.1 కోటి విరాళం అందించగా, శ్రీలంకకు చెందిన మరో భక్తుడు అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1 కోటి విరాళం ఇచ్చాడని బీఆర్ నాయుడు వివరించారు. నోయిడాకు చెందిన పసిఫిక్ బీపీవో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవెంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళంగా అందించినట్టు తెలిపారు.

## వల్లభనేని వంశీకి ఎదురుదెబ్బ... బెయిల్ పిటిషన్ కొట్టివేసిన కోర్టు

- మొదటి పేజీ తరువాయి

సీఐడీ తన వాదనలు వినిపించింది. వంశీ అనారోగ్యంతో బాధపడుతున్నారని, మానవతా కోణంలో బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ క్రమంలో తీర్పును రిజర్వ్ చేసిన జడ్జి... కాసేపటి క్రితం తీర్పును వెలువరించారు. వంశీ బెయిల్ పిటిషన్ ను కొట్టివేశారు. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కూడా తిరస్కరించారు.

## పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం

- మొదటి పేజీ తరువాయి

పనులన్నింటినీ డిసెంబరులోగా పూర్తిచేస్తాం. ప్రస్తుతం ఒక మోటారు ద్వారా నిత్యం 650 క్యూసెక్కుల నీటిని ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి విడుదల చేస్తున్నాం. రానున్న పక్షం రోజుల్లో మరో మోటారును ఆన్ చేసి ఆయకట్టుకు నీళ్లందిస్తాం" అని తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన దేవాదులను తమ సర్కారే పూర్తి చేస్తుందని చెప్పారు. అధికారులను మంత్రి ఉత్తమ్ పరుగులు పెట్టించి రైతుల పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్వినిరెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.

### రేయింబవళ్లు పనిచేసిన అధికారులు, ఇంజినీర్లు..

దేవాదుల మూడో దశ మోటార్‌ను ఆన్ చేయడానికి అధికారులు, ఇంజినీర్లు పది రోజులుగా రేయింబవళ్లు పనిచేశారు. ఆస్ట్రియా ఇంజినీర్లతో కలిసి సాంకేతిక సమస్యలను అధిగమించారు. ఆయిల్ లీకేజీలతో సర్జ్‌పూల్‌లోని గేట్లు మొరాయించడం, విద్యుత్తు హెచ్చుతగ్గులతో మోటార్లు ట్రిప్ కావడం వంటి వాటిని పరిష్కరించి.. గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు మోటారును ఆన్ చేశారు. ప్రభుత్వ నీటిపారుదల శాఖ ముఖ్య సలహాదారు పెంటారెడ్డి దేవన్నపేట పంప్‌హౌస్‌లోనే మకాం వేసి పరిస్థితులను పర్యవేక్షించారు. ఎట్టకేలకు మోటార్ ఆన్ అయి ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి నీళ్లు చేరడంతో శుక్రవారం నుంచి ఆయకట్టుకు నీళ్లివ్వనున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన, మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



**మార్చి, 27. ( సి కె న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు అబోతుపల్లి కి చెందిన పొందేటి యాదగిరి అప్పులబాధతో, ఆర్థిక సమస్యలతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని భార్య మహేశ్వరికి తోచిన సహాయంగా దశదినకర్మకు ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యం ను గురువారం ఉదయం మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, చందాయిపేట తాజామాజీ సర్పంచ్ స్వర్ణలత లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అఫ్సర్ భాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి నర్సింగరావు, గుర్రం రాము, గుడిసె సిద్ధిరాములు, పోడేటి స్వామి తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మహర్షి 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేలువర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ శ్రీదేవి ం భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి చైర్మన్ మరియు ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన చైర్మన్ గా గంజి అశోక్,ధర్మకర్తలుగా ఎడవెల్లి శివలక్ష్మి రవ్వ నరేందర్ మల్లం హరిప్రసాద్ కలువల లింగస్వామి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గంజి అశోక్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాపై నమ్మకంతో ఈ యొక్క దేవాలయ చైర్మన్ గా మరియు మా ధర్మకర్తలను ఎన్నిక చేయడంలో సహకరించినందున మరింత బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా వెలువర్తి గ్రామంలో పార్టీలకతీతంగా ప్రజలు దేవాలయాభివృద్ధికి సహకరించాలని కోరారు శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు ధర్మకర్తల ఎన్నిక సంబంధించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ గ్రామపంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వెలువర్తి గ్రామశాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి మల్లం శ్రీనివాస్ బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి నానమాల ఉప్పలయ్య వెంకటనారాయణచారి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శివ మారుతి దేవాలయం అయ్యప్ప గీతా మందిరంలో శ్రీరామ నవమి శోభయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

శుక్రవారం హిందు వాహినీ ఆధ్వర్యంలో




**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 28:** ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా శ్రీరామ నవమి శోభయాత్ర ను షాద్ నగర్ హిందూవాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం నాడు అనగా 28/03/2025, నాడు శివమారుతీ గీత అయ్యప్ప దేవాలయంలో ఉదయం 9:00 గంటలకు శోభయాత్ర కి సంభందించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది కావున హిందూబంధువులు అందరు పాల్గొనవలసిందిగా హిందూ వాహిని షాద్ నగర్ శాఖ తెలిపింది.

## భద్రాచలంలో ఆరు అంతస్తుల భవనం కూలటం పై సమగ్ర విచారణ జరిపించాలి.





- మృతుల కుటుంబాలకు కుటుంబానికి కోటి రూపాయలు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి..
- 1/70 ఏరియాలో చట్టానికి విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన గ్రామపంచాయతీ ఈ ఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలి.
- బిల్డింగ్ యజమాని పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- బిల్డింగ్ యజమానికి నిధులు ఎక్కడినుండి వస్తున్నాయో విచారణ జరిపించాలి.
- ఆధ్యాత్మికత పేరుతో తాను ఎక్కడనుండి నిధులు తీసుకొచ్చాడో తేల్చాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్.
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిపిఎం నాయకులు.
- బాధిత కుటుంబాలను పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**భద్రాచలంలో ఆరు అంతస్తుల భవనం కూలటం పై సమగ్ర విచారణ జరిపించాలని, మృతుల కుటుంబాల కు కుటుంబానికి కోటి రూపాయలు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, 1/70 ఏరియాలో చట్టానికి విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన గ్రామ పంచాయతీ ఈ ఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలని, బిల్డింగ్ యజమాని పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న భద్రాచలం పట్టణంలో 6 అంతస్తుల భవనం కూలిన ప్రదేశాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత అధికారులు బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. బాధిత కుటుంబాలు రెండు రోజులుగా రోధిస్తున్న ప్రభుత్వం గానీ, అధికారులు గానీ కనీసం వారితో మాట్లాడి ధైర్యం చెప్పని పరిస్థితి ఉన్నదని అన్నారు. భద్రాచలం పట్టణంలో ఇంత పెద్ద సంఘటన జరిగిన ఉమ్మడి జిల్లాలోని మంత్రులు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణమే ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాల కు ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ యజమానికి నిధులు ఎక్కడినుండి వస్తున్నాయో విచారణ జరిపించాలని,ఆధ్యాత్మికత పేరుతో తాను ఎక్కడనుండి నిధులు తీసుకొచ్చాడో తేల్చాలని, అన్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాల పై చర్యలు తీసుకోకపోవడంలో రాజకీయ ఒత్తులు కూడా ఒక కారణమని ఈ బిల్డింగ్ నిర్మాణం విషయంలో ఎవరెవరి ప్రమేయం ఉందో పూర్తి విచారణ చేసి బట్టబయలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, ఏ రత్నం, తదితరులు పాల్గొన్నారు..


## భద్రాచలం ఘటనకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**ఏజెన్సీ ప్రాంత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే బుధవారం భద్రాచలం లో నిర్మాణం లో ఉన్న 6 అంతస్థుల భవనం నేలకొరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ అన్నారు. ఈ శిధిలాల క్రింద సుమారు10 మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భద్రాచలం గ్రామ పంచాయతీ, సారపాక గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారి గా వ్యవహరిస్తున్న ఐటీడీఏ పీఓ ఈ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం పై అధికారుల పనితీరు అర్థమవుతుంది. అఖిల భారతస్థాయిలో పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఓ ఐఏఎస్ స్థాయి అధికారి ఉన్న ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం ఏజెన్సీ ప్రాంత వాసుల శాపంగా మారింది. ఈ భవన నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో కూడా ఆ ప్రాంత వాసులు పలుమార్లు పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం సోచనీయం. ఏదైనా సంఘటన జరిగి ప్రాణ నష్టం జరిగినప్పుడు మాత్రమే హుటాహుటిన జిల్లా యంత్రాంగం హడావుడి చేయడం పరిపాటిగా మారింది. ఈ ఘటనపై ఐటీడీఏ పీఓ ,గ్రామ పంచాయతీ ఈఓలే పూర్తి బాధ్యత వహించాలని, మరణించ భవననిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఒః కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని అన్నారు. ఇకనైనా భద్రాచలం, సారపాక ప్రాంతాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరగకుండా చూడాలని, చట్టవ్యతిరేకమైన నిర్మించిన బహుళ అంతస్థుల లను ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాల్రాజ్, పినపాక నియోజవర్గం ఇంచార్జ్ పిల్లి. రవి వర్మ, అశ్వరావుపేట బాధ్యులు చల్ల. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక మండలం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణి.



**సీ కే న్యూస్ రంపచోడవరం నియోజకవర్గం ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం లో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు గ్రామంలో గురువారం మీటింగ్ పెట్టి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ ఇన్చార్జిల ,ముఖ్య నాయకులకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. రంపచోడవరం నియోజకవర్గం లో ఎటపాక మండలం 5405 మెంబర్షిప్పుల తో రెండో స్థానంలో నిలిచిందని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, జిల్లా నాయకులు కిలారీ వెంకటేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు , జిల్లా తెలుగు యువత నాయకులు పాటి సంపత్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నలజాల మధు, ఐటీడీపీ మండల చాంపియన్ బాచినేని శ్రీకాంత్, బాచినేని మల్లేశ్వరరావు , దుద్దుకూరి సతీష్ , పురేటి వెంకటేశ్వరరావు, బలుసు సుబ్బారావు, నలజాల. శ్రీనివాస్, బానోత్ సక్రు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, దానే రాజు, చేకూరి . రమేష్ భానోత్ అశోక్, బానోత్ సేటియా, చేకూరి సత్యనారాయణ, చేకూరి. రామకృష్ణ, రెడ్డి బోయిన సాయిబాబు, సరిహద్దు వెంకన్న ఉండేటి వెంకన్న , చిదర గడ్డ ఏడుకొండలు, గుమ్మడి నరసింహారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, పేరాల వెంకన్న, దనిశెట్టి సత్యనారాయణ,నడిపి%శీ%టి.వెంకన్న, ద్దుదుకూరు .నవీను లంకేపెల్లి. సత్యనారాయణ, లకమల్ల .వెంకటేశ్వర్లు, వలపర్ల. మహేష్, రాజేష్, సురేష్, గుమ్మడి. సాయికిరణ్,సురేష్, దుద్దుకురి రాము, పాలడుగు నవీన్, మువ్వ సందీప్, దాడి రామకృష్ణ, , రాసాల మధు, సద్దెనపు సత్య నారాయణ, సిలివేరి. నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ఆక్సిడెంట్ లో గాయపడిన స్నేహితుడికి ఆర్థిక సాయం



కొత్తపేట గ్రామానికి చెందిన కొండి రమేష్ ఎలక్ట్రిషన్ వృత్తి జీవనాధారం నెల రోజుల క్రితం చిన్న ప్రమాదంలో రమేష్ కాలు విరిగిపోవడం వల్ల అతను పనికి వెళ్లలేక పోతున్నాడు ఈ విషయం అర్థం చేసుకున్న గ్రామానికి చెందిన బీజేవైఎం కేశంపేట మండల అధ్యక్షులు పాలాది శ్రీనివాస్ కొండి రమేష్ ని కలిసి పరామర్శించి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు అలాగే రమేష్ ను గాయం పూర్తిగా మానేవరకు జాగ్రత్తగా ఉండమని సూచించారు కావాలంటే మళ్ళీ సహాయం కూడా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తట్టేపల్లి నరసింహ, లేకపోతుల విట్టల్గౌడ్, పుట్నాల శ్రీను, దానగళ్ళ మహేష్,పులి శ్రీకాంత్, పేరుమల్ల సతీష్, పేరుమల చెన్నకేశవులు, బాలు, రాహుల్, పాండు, సిద్ధార్థ్, సందీప్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## వరిలో తెగుళ్లను అరికట్టేందుకు సుమోటిమో ఉత్పాదనలు..

- కంపెనీ రీజనల్ మేనేజర్ సురేందర్..
- భారీగా హాజరైన రైతులకు అవగాహన కల్పించిన కంపెనీ ప్రతినిధులు..





**తల్లాడ, మార్చి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

వరిలో తెగుళ్ల నివారణకు సుమోటోమో వారి నూతన తెగుళ్ల ఉత్పాదన అందుబాటులోకి వచ్చిందని ఆ కంపెనీ రీజినల్ మేనేజర్ సురేందర్ సూచించారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని సుమారు 200 మంది రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరిలో తెగుళ్ల నివారణకు సుమోటోమో కంపెనీ వారి మందులను వాడాలని సూచించారు. వాటి ద్వారా పాముపొడా తెగులు, పొట్ట కుళ్ళు నివారణకు ఎకరాకు 200 మిల్లీలీటర్లు వాడాలని సూచించారు. వీటి ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను పూర్తిగా అరికడుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు వరి సాగుచేసిన పంటను పిచికారి చేసిన పొలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం తెగుళ్ల నివారణకు ఎక్సెలియా మ్యాక్స్ మందులను రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెరిటరీ మేనేజర్ ముఖేష్, ఎండిఓ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదిరేకుల మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్యకి మాతృ వియోగం

పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 28:**షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామం మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఈ రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ గారు వారి స్వగృహానికి వెళ్ళి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశి, ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురలీధర్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి.

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 27,**యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్లు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,84,502 మెట్రిక్ టన్నుల కాగా అందులో సన్నరకం 99,729 మెట్రిక్ టన్నులు మరియు దొడ్డు రకం ధాన్యం వస్తుందనే అంచనాతో 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటు లో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. దాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లుపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని,గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లలో రైతులకు తెలియజేసే విధంగా ఎం ఎస్ పి వివరాలు, నాణ్యత ప్రమాణాలు అధికారులను సంప్రదించవలసిన వివరాలు తెలియపరచాలి. సన్న వడ్ల కౌంటర్ మరియు దొడ్డు వడ్ల కౌంటర్ బ్యానర్లను ప్రదర్శించాలి. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు మంత్ర ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే కొనుగోలు పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ పూర్తి చేసేటప్పుడు రైతు కచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనిఅధికారులకు సూచించారు.సీఎంఆర్ 2024-25 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డిఆర్డిఓ విద్యచందన , పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిథ్ , వ్యవసాయ అధికారి బాబురావు , జిసిసి మేనేజర్ విజయకుమార్ , తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నాడు.

## రాజీవ్ యువ వికాసం కోసం ప్రతి ఒక్క నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మీడియాతో మాట్లాడుతూ మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో 6 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి వలిగొండ మండల యువజన కాంగ్రెస్ తరపున యువజన కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ గారు ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురైన నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఈ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం సబ్సిడీతో రుణాలు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు,ఇన్చార్జిలకు,బీసీ కమిషన్ చైర్మన్,ఎస్ సి కమిషన్ చైర్మన్ లకు యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రాజీవ్ యువ వికాసం కోసం ప్రతి ఒక్క నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలి.

- **డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో 6 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురైన నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఈ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం సబ్సిడీతో రుణాలు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు,ఇన్చార్జిలకు,బీసీ కమిషన్ చైర్మన్,ఎస్ సి కమిషన్ చైర్మన్ లకు యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మీడియాతో తెలిపినారు.

## ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కాంపల్లి ఉమామహేశ్వరరావు.



ప్రధాన కార్యదర్శిగా కీర్తి కార్తిక్.

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్),మార్చి 27,**తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు 2025 26 సంవత్సరానికి గాను ఎన్నికలు హొరాహొరీగా జరిగినవి. ముఖ్యంగా బార్ అధ్యక్షుడు త్రిముఖ పోటీలో నెలకొంది. ఈ పోటీలో కాంపెల్లి ఉమామహేశ్వరరావు అధ్యక్షుడిగా , ప్రధాన కార్యదర్శిగా కీర్తి కార్తిక్, ఉపాధ్యక్షుడిగా ఎస్.కె ఎండి కాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ నవీన్ కుమార్, కోశాధికారిగా మూడు వినోద్ గెలుపొందినారు. గెలుపొందిన అభ్యర్థులకు వారికి గెలుపుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ కోర్టు ఆవరణలో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు, ఈ సందర్భంగా వారు బార్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపినారు. ఎన్నికలు అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావుకేశవరావు, దంతాల ఆనంద్ వ్యవహరించినారు.

## జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**సి కె న్యూస్ ప్రతినిధి:**రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

## మహిళలు ఎన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలి.

భద్రాచలం ఎంఈఓ టి రమా.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మార్చ్ 26,** ప్రాతం ఇన్ఫోటెక్ ఫౌండేషన్ మరియు (ఎస్ ఎ పి) ఐ టి సి సహకారంతో కంప్యూటర్ " కాల్ - డి ఎల్ ఎల్ ఎస్" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా "ఏ. ఐ" మరియు "జెన్ ఏ. ఐ" లను గురించి హైస్కూల లో విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో వారికి వివరించి దానికి సంబంధించిన కోర్స్ ని నేర్పించారు. గురువారం జడ్పీ మహిళల హై స్కూల్ ప్రిన్సిపాల్ టి రమా చేతుల మీదుగా స్టూడెంట్స్ కి సర్టిఫికెట్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం ప్రసాద్, కంప్యూటర్ టీచర్ టి హేమలత, కే మనిషా మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## 2024-25 ఆర్థిక సం" కి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్ ),మార్చ్ 27,** కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ కు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఇంకా 05 రోజులు మిగిలి ఉండగానే తేదీ:26.03.2025 నాటికి సాధించడం జరిగింది.

ఇది సింగరేణి చరిత్రలోనే 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన ఏకైక ఉపరితల ప్రాజెక్టుగా సరికొత్త రికార్డును నెలకొల్పింది.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మాట్లాడుతూ


గత మూడు ఆర్థిక సంవత్సరాలలో వరుసగా జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ కు నిర్దేశిస్తున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అనగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 100 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 110.68 లక్షల టన్నులు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులను సాధించి తనకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను తానే అధిగమిస్తూ సరికొత్త రికార్డులను నెలకొల్పుతూ రికార్డ్ స్థాయిలో రక్షణతో ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేస్తుందన్నారు.

ఈ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం దిశ నిర్దేశాలతో మరియు డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు.

ఈ లక్ష్యసాధనలో భాగస్తులు అయినటువంటి జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరి కీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలల్లో కూడా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాదించి కంపెనీ పురోగాభివృది కి కృషిచేయాలని జిఎం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి....!

- సహాయక చర్యలు ముమ్మరం చేయాలి....!
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి...
- బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు
- బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్డీవో కి వినతి పత్రం అందించిన సిఐటియు బృందం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**పవన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని అందించి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ నాయకత్వ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించి అందుతున్న సహాయక చర్యలపై అధికారులతో మాట్లాడి అనంతరం బాధిత ఉపేందర్ కామేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి భవన నిర్మాణ కార్మికులతో కలిసి భద్రాచలం ఆర్డీవో దామోదరరావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు రాష్ట్ర ఆర్గజైనింగ్ కార్యదర్శి ముదం శ్రీను లు మాట్లాడుతూ సంఘటన జరిగి 24 గంటలు గడిచిన సహాయక చర్యలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆరోపించారు. నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మించి కార్మికుల చావుకు కారణమైన సంబంధిత శ్రీపతి పై హత్య కేసుని నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గడిచిన 24 గంటల నుండి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పెద్దల నుండి గాని అధికారుల నుండి గాని ఎటువంటి భరోసా లేకపోగా కనీసం బాధిత కుటుంబాలకు మంచినీళ్లు ఇచ్చిన నాధుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయాని కి 100 మీటర్లు దూరంలో నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మిస్తుంటే చోద్యం చూసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నీ వెంటనే విధుల నుండి తొలగించాలని కోరారు. కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి నాయకులు వై వి రామారావు పారిల్లి సంతోష్ కుమార్ సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సిఐటియు పట్ట నాయకులు అప్పారి రాము ఏ రత్నం చాట్ల శ్రీనివాసరావు భూపేందర్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు వీరస్వామి రాంబాబు రాముతోపాటు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కుప్పకూలిన భవనంలో నష్టపోయిన బాధితులకు తగిన పరిష్కారం చేయాలి...

- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.
- సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు.
- బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను ప్రభుత్వాన్ని రకాలుగా ఆదుకోవాల ని, నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50 లక్షల పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ డిమాండ్ చేశారు.

గురువారం స్థానిక సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణానికి మధ్యలో అధికారులు ఆపివేయమని నోటీసులు ఇచ్చిన అడ్డదారిలో భవన నిర్మాణం చేపట్టిన శ్రీపతి శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు, నోటీసులు ఇచ్చినప్పటికీ అధికార పార్టీ మంత్రుల అనుచరుల అండదండలతో యదేచ్చగా భవన నిర్మాణం సాగిస్తున్నారని, గురువారం ఈ ప్రమాదానికి కారణం ఎవరు బాధ్యత వహించాలని అన్నారు..

అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా అనుమతులు రద్దు చేసిన పనులు నిలిపివేయడం లో అధికార యంత్రాంగం కూడా విఫలమైందని ఆరోపించారు.. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, సరైన నష్టపరిహారం అందించే వరకు బాధితుల పక్షాన పోరాటం చేస్తామన్నారు..

ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, గుంజా ఏడుకొండలు, కాసిపోయిన మోహన్ రావు, ఇమంది నాగేశ్వరరావు, నాగరాజు, తాంద్ర ప్రసాద్,డానియల్ ప్రదీప్, గోసుల శ్రీనివాసరావు, బద్ది బాబి, కీసర యువరాజు, తూతిక ప్రకాష్ ,మహిళా నాయకులు పూజల లక్ష్మి, స్రవంతి, ప్రియాంక తదితరులు ఉన్నారు

## ఇఫ్తార్ విందుకు ప్రభుత్వ అధికారులు, సదర్ ఏర్పాట్లు చేయాలి



**మార్చ్ 27, ( సి కె న్యూస్ ) చేగుంట :**చేగుంట పట్టణంలోని ఉన్న జామ మసీదు వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల మార్చి 28 రోజున ఇఫ్తార్ విందు కు అన్ని ఏర్పాట్లు చేయాలని చేగుంట, తాసిల్దార్ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. చేగుంట లో పట్టణంలో వద్ద ఇఫ్తార్ విందు కోసం చేస్తున్న ఏర్పాట్లను చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులతో తాసిల్దార్ చర్చించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఇఫ్తార్ విందుకు మండల లోని ముస్లిం, సోదరులు, పట్టణంలోని ముస్లింలందరూ తరలి రావాలని కోరారు. . ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట పట్టణ సదర్ షకీల్, మొహమ్మద్ అలీ, రహీముద్దీన్ , ముజామిల్, స్టాలిన్ నర్సిములు, మోహన్ నాయక్, బాస రాజు,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణం ప్రాంతాన్ని సందర్శించిన కొత్వాల

- బాధితులను పరామర్శించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**

భద్రాచలంలో బుధవారం కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. గురువారం భద్రాచలంలోని భవనం కుప్పకూలిన ప్రాంతాన్ని, మృతులను వెలికితీసే రెస్క్యూ ఆపరేషన్ ను కొత్వాల పరిశీలించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సహాయక చర్యల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నమైవున్నదన్నారు, ఆచూకీ లభ్యం కానీ ఉపేందర్ కోసం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నదని, త్వరతగతిన ఆచూకీ తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎవ్వరూ అధైర్య పడవద్దని కొత్వాల తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు.

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన గిరిజన మ్యూజియం పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయటం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను సందర్శించి మ్యూజియంలో రూపుదిద్దుకున్న పెయింటింగ్ చిత్రాలను, కళాఖండాలను, వెదురుతో తయారు చేసిన వివిధ కళారూపాలను, బాక్స్ క్రికెట్ గ్రౌండ్, గిరిజన వంటకాలకు తయారుచేస్తున్న స్టాల్స్ ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి ప్రారంభించడాని కి సన్నాహాలు చేసినందున మ్యూజియం లోపల అన్ని పెయింటింగ్ చిత్రాలు, గిరిజన తెగలకు సంబంధించిన దేవతామూర్తులను ప్రతిష్టించడం జరిగిందని అలాగే ఒకటి రెండు పెయింటింగ్ చిత్రాలు తప్ప అన్ని పనులు పూర్తి అయిపోయినాయి అని, ఈ ఆదివారం లోపల మిగిలిన పనులు కూడా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అన్నారు. గోరు బంజారా సాంప్రదాయానికి సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఏమైనా ఉంటే వెంటనే వేయించాలని, పనులన్నీ పూర్తి కాగానే మ్యూజియం చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలను సదరం చేయించాలని, చిన్నారుల కొరకు ఏర్పాటుచేసిన బోటింగ్ చెరువులో అందమైన పూల మొక్కలు మరియు చిన్న చిన్న చేపల పెయింటింగ్ చిత్రాలు వేయించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏసీఎమ్ఓ రమణయ్య, ఎస్ ఓ భాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీఓ పవర్ వేణు, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం కోసం ప్రతి ఒక్క నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలి.

- డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో 6 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురైన నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఈ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం సబ్సిడీతో రుణాలు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మీడియాతో తెలిపినారు.



## ధర్మసాగర్ రిజర్వాల్లోని మూడవ ఫేజ్ 3 సాగు నీరు విడుదల చేసిన

మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి,



**సి కె న్యూస్ మార్చి 27 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**స్థానిక ధర్మసాగర్ గ్రామంలోని రిజర్వు త్రి ఫేజ్ నీటిని విడుదల చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉత్తంకుమార్ మంత్రివర్యులు ,

చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం నూతనంగా నిర్మించిన దేవన్నపేట్ పంప్ హౌస్ మోటార్లను ఆన్ చేసి ధర్మసాగర్ రిజర్వులోనికి నీళ్లు వదిలి ప్రారంభించినారు.

మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ పంపు ఆన్ చేసి ఆరువందల క్యూసెక్కుల నీరును రైతులకు సాగునీరును అందిస్తున్నాము. రెండో పంపును కూడా 15 రోజుల్లో అతి తక్కువ కాలంలోనే నీటిని గ్రామ గ్రామానికి సాగునీరు అందిస్తామని, రాజవరంలో కూడా పంపింగ్ పని పూర్తి చేసి అక్కడున్న రైతులకు సాగునీరు అందిస్తాము. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పెండింగ్ ప్రాజెక్టులు గత పదిహేళ్లుగా పరిపాలన చేసిన బి ఆర్ఎస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న దేవాదుల ప్రాజెక్టులను ఉమ్మడిగా ఉన్న మహబూబ్నగర్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసి ఆయకట్టుకు నీరును అందిస్తాము. తక్కువ ఖర్చుతో ఎక్కువ లబ్ధి పొందే విధంగా పనులు పూర్తి చేస్తూ రైతులకు సాగునీరు అందించాలన్నదే మా కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ,మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రైతులు ఎవరు అసహనంతో ఉండకూడదు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు, మాజీ వార్డ్ మెంబర్లు వరంగల్ ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట దేవదానం గెలుపు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట దేవదానం గెలుపొందారు.గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 7 ఓట్ల మెజార్టీ తో టి చైతన్య పై విజయం సాధించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ప్యానెల్ మెంబర్లు వైస్ ప్రెసిడెంట్ గా సున్నం రమేష్, జాయింట్ సెక్రెటరీ గా పూసాల శ్రీనివాస చారి , కోశాధికారిగా పేరాల నాగరాజు ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా బండి రాం ప్రసాద్ ,లైబ్రరీ గా చందా హనుమంతరావు,లేడి రెప్రెజెంటేటివ్ గా పులుసు తరుణి విజయం సాధించారు.మొత్తం 95 ఓట్లు పోలవుగా కోట దేవదానం కు 51 ఓట్లు,టి చైతన్య కు 44 ఓట్లు పడ్డాయి.బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన న్యాయవాదులును భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ,సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు ,కోర్ట్ సిబ్బంది , ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు

## మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావుని అరెస్టు చేసిన పోలీసులు..




**తల్లాడ మార్చి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ హైదరాబాదు వెళుతున్న తల్లాడ మండలం గోపాలపేట మాజీ సర్పంచి నల్లమోతు మోహన్ రావుని తల్లాడ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెళుతున్న కారును ఆపి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు. అనంతరం మోహన్ రావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఆ బిల్లులను విడుదల చేయాలని వెళుతున్న సర్పంచులను పోలీసులు అరెస్టు చేయటం సరైనది కాదన్నారు. ప్రభుత్వం ఆలోచించి బిల్లులను త్వరగా విడుదల చేయాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన భద్రాచలం బార్ అసోసియేషన్ ఎన్నికలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**భద్రాచలం ఎన్నికలలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయినది మొదటగా ప్రెసిడెంట్ పదవికి కోటా దేవదానం 51 ఓట్లు సంపాదించి గెలుపొందారు. చైతన్యకి 44 ఓట్లు వచ్చినవి వైస్ ప్రెసిడెంట్ పి తిరుమల రావు 37 ఓట్లు సున్నం రమేష్ 40 ఎస్ సతీష్ 16 ఓట్లు నోటా 1 ఓటు, జనరల్ సెక్రెటరీ పి శ్రీనివాసచారి 54 ఓట్లు కే నవీన్ కుమార్ 40 నోటా కి ఒక ఒకటి జాయింట్ సెక్రెటరీ బి శారద 47 టి లలిత 45 నాట్ కి మూడు ఓట్లు ట్రెజరర్ పి నాగరాజు 49 ఎస్ మల్లేష్ 45 నోటా కి ఒకటి లైబ్రరీ సెక్రెటరీ సిహెచ్ హనుమంతరావు 53 నాగేంద్రబాబు 40 నోటా కి రెండు ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ గా బి రాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లేడీస్ రిప్రజెంటేటివ్ గా ఎం తరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇది భద్రాచలం బార్ అసోసియేషన్ వారి ఎన్నికల ఫలితాలు ఎన్నికలు సజావుగా జరిపించి సజావుగా ప్రక్రియ పూర్తిచేసిన ఎన్నికల అధికారి కొడాలి శ్రీనివాస్ మరియు శ్రీమన్నారాయణ వారికి సహకరించిన విజ్జగిరి రవితేజ కావున అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాసం కోసం ప్రతి ఒక్క నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలి.

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ టేకుల సోమవారం గ్రామం రేఖల ప్రభాకర్ గౌడ్ ,



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మీడియాతో మాట్లాడుతూ.

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో 6 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురైన నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఈ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం సబ్సిడీతో రుణాలు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మీడియాతో తెలిపినారు.

# టీజీఇజెఏసి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు






**సి కె న్యూస్ ప్రతినిధి:** టీఎన్జీవోస్ భవన్ నందు ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముజామిల్ ఖాన్ హాజరయ్యారు.
రంజాన్ మాసం ఆధ్యాత్మిక భక్తికి, స్వీయ క్రమశిక్షణకు ఉత్తమ సమయంగా భావిస్తారని సమాజంలో కృతజ్ఞత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని
పేద ప్రజలను ఆదుకోవడానికి వారికి దానం చేయడానికి కోపాన్ని నిగ్రహించుకోవడానికి ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని ముజామిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం జిల్లా జేఏసీ ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పెంపొందించే విధంగా కృషి చేస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజీఇజెఏసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్
కస్తాల సత్యనారాయణ కో చైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు, పారుపల్లి నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజీఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి,, లెక్చరర్స్ అసోసియేషన్ సంఘం కృష్ణార్జునరావ్ ,సురేష్, వాసిరెడ్డి శ్రీనివాసరావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం బిక్కు,
కోడి లింగయ్య డ్రైవర్ల సంఘం వెంకటేశ్వర్లు , టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి

**సి కె న్యూస్ ప్రతినిధి**

అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని రాష్ట్ర అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు యర్రాబాబు, తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల కమిటీ సమావేశం గురువారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాటి వెంకటేశ్వర్లు, యర్రాబాబు మాట్లాడుతూ 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయని నమ్మించారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు రూ.5వేల కోట్లు వసూలు చేసి ప్రజల సొమ్ముతో పలు కంపెనీలు ప్రారంభించారని, స్థలాలు కొన్నారని, రిసార్ట్స్ నిర్మించారని వారు తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు నగదు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ చేతులేత్తేసిందన్నారు. బాధితులు ఆందోళన చేయడంతో కంపెనీకి సంబంధించిన బాధ్యులను అరెస్టు చేసి ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నాయని వారు ఆరోపించారు. అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన తెలంగాణ ప్రజల సొమ్ము రూ.500 కోట్లు ఉంటుందని అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రిని కలిసినప్పుడు న్యాయం చేస్తామని



హామీ ఇచ్చారని దానిని నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు మేకల శ్రీనివాసరావు, ఇటికాల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు ఎన్. సునీత, వీరబ్రహ్మాచారి, ఎసి పాషా, లక్ష్మి నారాయణ, సతీష్, రాజు, కృష్ణయ్య, లక్ష్మి, అనసూర్య, రమాదేవి, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం ఎన్నిక



**రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా తిరిగి బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. నిజామాబాద్లో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంతరావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా మహాసభఎన్నుకుంది. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# సింగరేణి ఉమెన్స్ కాలేజీకి అటాచ్డ్ హాస్టల్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి

- విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్
- కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ కి వినతి పత్రం

**భద్రాద్రి కొత్తగూడెం సి కే న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు ఈనెల 30వ తేదీ కల్లా కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ గురువారం
కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట శివశంకర్ మాట్లాడుతూ సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రధానంగా నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువుతున్నారని 15 సంవత్సరాల నుంచి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ కోసం తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.
గత సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ గొప్ప మనసుతో కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ కి అనుమతులు మంజూరు చేయడానికి కమిటీ వేస్తే అప్పటి పాత ప్రిన్సిపాల్ పాత హాస్టల్ వార్డెన్ అవినీతి ఎక్కడ బయటపడుతుందని నేపంతో ఆ కమిటీని తొక్కి వేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మికుల విద్యార్థుల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్నారని చెప్పారు. హాస్టల్ సమస్యపై చైర్మన్ బలరాం కాకతీయ యూనివర్సిటీ రిజిస్టార్ కి నేరుగా ఫోన్ చేసి మాట్లాడటం



జరిగిందన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కాకతీయ యూనివర్సిటీ నుండి సింగరేణి ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీకి ఎటాచ్డ్ హాస్టల్ కోసం అనుమతుల కోసం కూడా సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ అప్పటి సెక్రటరీ నీకోలాస్ కూడా యూనివర్సిటీ రిజిస్టార్ కి లెటర్ రాయడం జరిగిందని తెలిపారు. ఈ మార్చి 30 కల్లా కాకతీయ యూనివర్సిటీ కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయడానికి ఒక కమిటీని పంపించి సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఎటువంటి సౌకర్యాలు ఉన్నాయి పిల్లలకు ఎటువంటి భోజనం అందుతుంది తదితర విషయాల పైన కమిటీ ఇన్స్పెక్షన్ చేసి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ మంజూరు చేస్తే కాలేజీ అభివృద్ధి జరుగుతుందన్నారు. సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి యంగ్ అండ్ డైనమిక్ సీనియర్ అధికారి శ్రీధర్ వెంటనే ఈ 12 నెలల స్కాలర్షిప్ హాస్టల్ మెస్ చార్జీలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసిలో పేద మహిళ విద్యార్థులకు వెంటనే హాస్టల్ మంజూరు కోసం ఈనెల 28 తేదీన ఒక కమిటీని పంపించి హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ కి వినతి పత్రం అందించడం జరిగిందని కోట శివశంకర్ పేర్కొన్నారు.

# పింఛన్ కోసం ఎదురు చూస్తున వృద్ధులు, వితంతువులు..ఒంటరి మహిళలు..

- పోస్టాఫీస్ సిబ్బంది నిర్వాకంతో ఇబ్బంది వడుతున్న పెంఛన్ దారులు..



**యాచారం మార్చి 27 సీకే న్యూస్** పింఛన్ దారులకు పోస్టాఫీస్ సిబ్బంది సకాలంలో పెన్షన్ ఇవ్వక పోవడంతో పెంఛన్ దారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వారి పాలిట శానంగా మారింది. ఎవ్వరు పట్టించుకోక పోవడంతో మాకు పెంఛన్ వస్తుందో రాదో అనే భయంతో పెంఛన్ దారుల అందోళన చెందుతున్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన పోస్టాఫీస్లో పోస్ట్ మేన్ వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలలకు పెంఛన్ ఇవ్వడం జరుగుతుంది. అమే ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రోజుల తరబడి పెంఛన్ దారులు పోస్టాఫీస్ వద్ద వడి గావులు కాస్తున్నారు. సకాలంలో పెంఛన్ ఇవ్వక పోవడంతో కొందరు రెండు నెలల నుండి పెంఛన్ తీసుకోలేదు మార్చిలో పెంఛన్ తీసుకోక పోతే మా పెంఛన్ కట్ అవుతుందని భయాందోళనకు గురి అవుతున్నారు. ఉదయం నుండి పెంఛన్ దారులు అక్కడే వడి గావులు కాస్తున్నారు. వాలికి తాగునీటి సౌకర్యం కల్పించి అదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.పోస్టాఫీస్ వద్ద కాకుండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెంఛన్ ఇవ్వాలని కొరుతున్నారు. అధికారులు స్పందించి పెంఛన్ ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉడు బాల్ పోటీల్లో జాతీయ స్థాయిలో రజత పథకం సాధించిన తక్కళ్ళవల్లి యువకుడు ... వినయ్..

- అనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు..



**యాచారం మార్చి 27 సీకే న్యూస్** మండల పరిధిలోని తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన ఎం. వినయ్ జాతీయ స్థాయిలో జరిగిన ఉడు బాలు పో టిల్లో వోరా వారిగా పోరాడి మూడవ స్థానంలో రజత పథకం గెలుచుకున్నారు. రజత పథకం సాధించిన వినయ్ కు కుటుంభనభ్యలు వ్యామామ ఉపాధ్యాయులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తరపున మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలో ఈ నెల 22 నుండి 26 వరకు జాతీయ స్థాయి 19వ సినియర్,13 వ నబ్ జూనియర్ ఉడుబాల్ చాంపియన్ షిఫ్ టోర్నమెంటులో వినయ్ విజయం సాధించారు.15వ సబ్ జూనియర్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు ఉత్తమ ప్రతిభకనబర్చారు. బంగారు, రజత పథకాలు సాధించిన వారిని అందరు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉడుబాల్ అసోషియేషన్ కార్యదర్శి కె. అదర్శ్, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఉడ్ బాల్ అసోషియేషన్ కార్యదర్శి ఎండి రహమత్ లు పాల్గోన్నారు. ఈ పోటీల్లో గెలుపోందిన వారే వరల్డ్ కఫ్ టోర్నమెంటుకు ఎంపికయ్యారని తెలిపారు.

# తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ నమోదుకు ఆఖరి గడువు మార్చి 31వ తేదీ వరకే



**సుండి పెంట మార్చి 27:సీకే న్యూస్**
నంద్యాల జిల్లా శ్రీశైల మండలం సున్నిపెంట కాలనీలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా చేయడానికి దీపం 2 ఉచిత పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు హామీ ఇచ్చిన మేరకు దిగ్విజయంగా ఉచిత గ్యాస్ పంపిణీ చేయబడిందని, అయితే ఉచిత తొలి గ్యాస్ సిలిండర్ నమోదు చేసుకోలేని వారు ఈనెల మార్చి 31 తేదీ వరకు మాత్రమే చివరి తేదీ అని, శ్రీశైలం మరియు సున్నిపెంట గ్రామవాసులు ఎవరైనా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందని లబ్ధిదారులు తక్షణమే తమ పేర్లను నమోదు చేసుకుని ఉచిత గ్యాస్ సిలిండర్ పొందాలని, ఇప్పటికే ప్రతి పేద ఆడబిడ్డకు ఉచిత గ్యాస్ సిలిండర్ హామీ ఎన్డీఏ కూటమి నిలబెట్టుకున్నదని శ్రీశైలం మండల బిజెపి నాయకులు సోమిశెట్టి మల్లికార్జునరావు ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

# నిధి అగర్వాల్ పై హీరోలిద్దరు బరువైన బాధ్యత!



నిధి అగర్వాల్ చెప్పుకోవడానికి రెండు పెద్ద చిత్రాలు చేతిలో ఉన్న సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ తో కలిసి – హరిహర వీరమల్లు – అనే పీరియాడిక్ చిత్రంలో నటిస్తోంది. ఇందులో అమ్మడు బలమైన పాత్రే పోషిస్తుంది. ఈ సినిమా రిలీజ్ దాదాపు ఖాయమైనట్లే. మే 9న సినిమా రిలీజ్ అయ్యే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ పలుమార్లు వాయిదా పడిన నేపథ్యంలో? మే 9 మాత్రం పక్కాగా వచ్చేస్తుందని అంతా నమ్ముతున్నారు.

ఈ నేపథ్యంలో ఈ సినిమాకి సంబంధించిన ప్రచారం బాధ్యతలు నిధి అగర్వాల్ ఒంటి చేత్తో ఎత్తుకోవాల్సిందే. ఎందుకంటే పవన్ కళ్యాణ్ సినిమా ప్రచార కార్యక్రమాల్లో ఎలాగూ పాల్గొనరు. ఆయన కేవలం రిలీజ్ కి ముందు నిర్వహించే ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మాత్రమే వస్తారు. పైగా ఇప్పుడు ఆయన ఉన్న బిజీ షెడ్యూల్ లో ఆ రోజు అయినా వస్తారా? రారా? అన్నది పెద్ద సందేహం. కాబట్టి ఆయన బాధ్యతలు కూడా నిధి అగర్వాల్ నెత్తిన వేసుకుని ప్రచారం చేయాల్సిందే. ఈ విషయంలో నిధి అగర్వాల్ నిర్మాతలకు సహకరిస్తుంది. కానీ నిధి అగర్వాల్ పక్కనే పవన్ కళ్యాణ్ కూడా ఉంటే? అది ఆమెకు కలిసొస్తుంది. ఆయన కూడా నిధి అగర్వాల్ గురుంచి మైక్ పట్టుకుని రెండు ముక్కలు మాట్లాడితే? అభిమానుల్లోకి వెళ్తుంది. ఆదరణ పెరుగుతుంది. సంయుక్తా మీనన్ సహా కొంత మంది భామల విషయం లో పవన్ ఇలాంటి సహకారం గతంలో అందించిన సంగతి తెలిసిందే. మరి ఆ అదృష్టం నిధికి ఉందో? లేదో? మరోవైపు అమ్మడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో కలిసి రాజాసాబ్ లోనూ నటిస్తోంది. ఈ సినిమా కూడా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ అది జరగలేదు. ఇంకా సెట్స్ లోనే ఉంది. రిలీజ్ పై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ సినిమా గురించి మాట్లాడే వేదిక దొరికనప్పుడల్లా? తనని తాను ఎలా ప్రమెట్ చేసుకోవాలో చూసుకుంటుంది. కానీ రాజాసాబ్ ప్రచార పరంగా ప్రభాస్ ఎక్కువగా భాగమయ్యే అవకాశం తక్కువగానే ఉందంటున్నారు. ప్రీరిలీజ్ కి తప్ప మిగతా కార్యక్రమాల్లో ఆయనా భాగం కాలేరు.




ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది

## జాట్ తో బాక్సాఫీస్ టార్గెట్: మైత్రి ప్లాన్ వెనుక అసలు రహస్యం!



పాన్ ఇండియా స్థాయిలో నిలవాలనే లక్ష్యంతో మైత్రి మూవీ మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తోంది. 'జాట్' అనే మాస్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాను బాలీవుడ్ మాస్ హీరో సన్నీ డియోల్‌తో నిర్మించింది. ఈ బిగ్ బడ్జెట్ చిత్రాన్ని దాదాపు 100 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కించినట్లు యాక్. ఇటీవలే అల్లు అర్జున్ 'పుష్ప 2'తో భారీ హిట్ అందుకొని 1800 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను అందుకున్న మైత్రి సంస్థ, ఇప్పుడు బాలీవుడ్ మార్కెట్‌ను కూడా స్ట్రాంగ్‌గా ఫోకస్ చేస్తోంది.

గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, పూర్తిగా మాస్ ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ రూపొందుతోంది. 'క్రాక్', 'వీర సింహా రెడ్డి' వంటి విజయవంతమైన చిత్రాల తరువాత గోపీచంద్ మలినేనిని బోర్డ్ మీదకు తీసుకురావడం మైత్రి స్ట్రాటజీలో కీలక భాగం. మాస్ కమర్షియల్ ఫార్ములాను బాలీవుడ్ స్టార్డమ్‌తో మిక్స్ చేస్తే కొత్త మార్కెట్ తెరవచ్చని ఆలోచనతో, మైత్రి ఈ ప్రయోగాన్ని ప్రారంభించింది. జాట్‌లో సన్నీ డియోల్ పాత్రను కాంప్లీట్లీ ఇంటెన్స్‌గా డిజైన్ చేశారు, ట్రైలర్‌లోనూ అదే కనిపిస్తోంది.

'గదర్ 2' తర్వాత బాలీవుడ్‌లో సన్నీ డియోల్‌కు వచ్చిన క్రేజ్ ఈ సినిమాకు ఎంతవరకు ఉపయోగపడుతుందో అన్నది ప్రధానంగా గమనించాల్సిన విషయం. గదర్ 2 సినిమా 525 కోట్ల నెట్‌తో ఊహించని హిట్టుగా నిలిచిన నేపథ్యంలో, ఆ ఫాలోయింగ్‌తో 'జాట్' ఓపెనింగ్‌కు భారీ బజ్ వచ్చిందన్నదే వాస్తవం. అయితే ఇది కొత్త కథ కావడంతో, కంటెంట్ పైనే సినిమా సక్సెస్ ఆధారపడి ఉంది. మైత్రి సంస్థకు ఇది బాలీవుడ్ మార్కెట్లో ఫుట్‌హోల్డ్ ఏర్పడేందుకు టెస్ట్ ప్రాజెక్ట్ అన్నమాట.

ఇదే సమయంలో మైత్రి మూవీ మేకర్స్ తమ దృష్టిని ఇప్పుడు నార్త్ మార్కెట్‌పైనే పెట్టింది. ఇప్పటికే పలు బాలీవుడ్ స్టార్ హీరోలతో డిస్కషన్స్ జరుపుతూ, సౌత్ మాస్ దర్శకులతో క్రేజీ కాంబినేషన్లను రెడీ చేస్తోంది. సల్మాన్ ఖాన్, షాహిద్ కపూర్, అక్షయ్ కుమార్ లాంటి టాప్ స్టార్స్‌తో బిజీగా చర్చలు జరుపుతున్నట్టు బహిరంగంగా వెల్లడి కాకున్నా, ఇండస్ట్రీలో టాక్ స్పష్టంగా ఉంది. మైత్రికి 'జాట్' వర్కౌట్ అయితే, బాలీవుడ్‌లో స్ట్రాంగ్ లైనప్ సెటప్ చేయడంలో ఇదే కిక్ స్టార్ట్ అవుతుంది.మొత్తానికి 'జాట్' సినిమా మైత్రి మూవీ మేకర్స్ కోసం కేవలం ఓ సినిమా మాత్రమే కాదు, ముంబయి మార్కెట్లోకి పెద్ద ఎంట్రీ కావాలని వేసిన ప్లాన్. గదర్ 2 వలె రెస్పాన్స్ వస్తే మైత్రి అటు సౌత్, ఇటు నార్త్ ఇండస్ట్రీల్ని కలిపే వన్ ఆఫ్ ది టాప్ సంస్థగా మారడం ఖాయం. ఇప్పుడు అంతా ఈ వారం విడుదలవుతున్న 'జాట్' రిజల్ట్ మీదే ఆధారపడి ఉంది.